## జిల్లా పంచాయతీ అధికారిగా వెంకటేశ్వర్రావు

స్వీకరించిన వెంకటేశ్వర్రావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

విశాలాంధ్ర - విజయనగరం : జిల్లా పంచాయితీ అధికారిగా టి.వెంకటేశ్వర్రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన శ్రీకాకుళం జిల్లాలో డిపిఓగా పనిచేస్తూ, ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఆయన ఇంతకుముందు ఇక్కడ జిల్లా పరిషత్ సిఈఓగా పనిచేసిన అనుభవం ఉంది. జిల్లాలో డిపిఓగా పనిచేస్తున్న శ్రీధర్‌రాజా శ్రీకాకుళం పంచాయితీ అధికారిగా బదిలీపై వెళ్లారు. జిల్లా పంచాయితీ అధికారిగా బాధ్యతలు

## సూర్యఘర్ పథకం ప్రతి ఒక్కరికి అవగాహన చెయాలి : నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం ఆవశ్యకత గుర్చి ప్రతి ఒక్కరిలో అవగాహన తీసుకురావాలని కార్యదర్శులకు, కమ్యూనిటీ ఆర్గనైజర్లకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పి. నల్లనయ్య ఆదేశించారు. శుక్రవారం విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ పి.నల్లనయ్య మాట్లాడుతూ ప్రతి గృహస్థులకు సూర్యఘర్ పథకం యొక్క అవసరాన్ని తెలియచేయాలని సూచించారు. దీనివల్ల భవిష్యత్తులో పర్యావరణానికి ఎంత ఉపయుక్తంగా ఉంటుందన్నది తెలియ చెప్పాలన్నారు. విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ యం.లక్ష్మణ రావు మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 13 ఫిబ్రవరి 2024 న ప్రారంభించారని చెప్పారు. 2026 - 27 నాటికి ఈ పథకం పూర్తిగా విజయవంతం కావాలన్నదే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. సహజసిద్ధంగా ఉత్పన్నమయ్యే సోలార్ ఎనర్జీ వల్ల కార్బన్ ఉద్గారాలు తగ్గుతాయని అన్నారు. దీని వల్ల వాతావరణం కలుషిత రహితంగా మారుతుందన్నారు. జిల్లాలో లక్ష మందితో సోలార్ రూఫ్ టాప్ లు అమర్చే విధంగా లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో ప్రతినెల కనీసం 300 సోలార్ రూఫ్ టాప్ లు అమర్చే విధంగా కృషి చేయాలన్నారు. ఇందుకోసం ప్రభుత్వం 1కేవి సామర్థ్యం గల రూఫ్ టాప్ కు 30,000, 2 కేవీ సామర్థ్యం గల రూఫ్ టాప్ కు 60,000, 3 కెవి సామర్థ్యం గల రూఫ్ టాప్ కు 78,000 రూపాయలు రాయితీగా అందిస్తోందన్నారు. కావున ఈ పథకం పట్ల ప్రతి ఒక్కరు చైతన్యవంతులై సోలార్ రూఫ్ టాప్ లను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఈఈ త్రినాథరావు,డిఈఈ కిరణ్ కుమార్,టిపిఆర్ఓ సింహాచలం, సిఎంఎం సన్యాసిరావు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పర్యటించిన కమిషనర్

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : విజయనగరం నగర పరిధిలో వివిధ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించిన కమిషనర్ పి.నల్లనయ్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. శనివారం ఉదయం కామాక్షి నగర్, కాళీఘట్ కాలనీ, పావని నగర్,కేఎల్ పురం,గాజులరేగ, శ్రీనగర్, పుత్సల వీధి, మూడులాంతర్లు తదితర ప్రాంతాల్లో పర్యటించి అక్కడ జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. శ్రీనగర్ లో ఉన్న పార్కు ప్రహరీ గోడ నిర్మాణాన్ని అలాగే కాంబో వీధి పార్క్ ప్రహరీ గోడ నిర్మాణాన్ని పరిశీలించారు. అలాగే మిగిలిన ప్రాంతాల్లో నిర్మితమైన డ్రైన్లు, సిసి రహదారులు, పార్కులను పరిశీలించారు. పుత్సల వీధిలో నిర్మాణం పూర్తయిన బిటీ రహదారిని పరిశీలించారు. అనంతరం మూడు లాంతర్లు వద్ద ఉన్న పైడితల్లి అమ్మవారి చదురు గుడి ప్రాంతంలో నిర్మితమవుతున్న సిసి డ్రైన్లను పరిశీలించి, రేపటికల్లా పనులు పూర్తి కావాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైడితల్లమ్మ సిరిమానోత్సవానికి ముందుగానే అన్ని పనులు పూర్తి కావాలన్నారు. చిన్నచిన్న పాక్షిక మరమ్మతులు కూడా యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కారానికి తహశీల్దార్ ఎం.శ్రీను చర్యలు

విశాలాంధ్ర - బొబ్బిలి : మండల పట్టణ పరిధిలో గల భూ సమస్యల పరిష్కారానికి తాసిల్దార్ ఎం శ్రీను ప్రత్యేకతలు చేపట్టారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల పైన తక్షణమే స్పందించి సంబంధిత మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మండల సర్వే లతో సమస్యల పైన సంబంధిత అధికారులను పట్టుకొని వివాదస్పదమైన స్థలాలకు భూముల మీదకు ప్రత్యక్షంగా వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నిలిచిన స్పందన ఫిర్యాదుల పైన ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు స్పందన సమస్యలను పరిష్కారానికి సిబ్బందిని అప్రమత్తం చేసి చర్యలు చేపడు తున్నారు. గతంలో తహశీల్దార్ గా విధులు నిర్వహించిన పలువురు తహశీల్దార్‌లు కార్యాలయంలోనే అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలన చేసి కింద స్థాయ సిబ్బంది ఇచ్చిన నివేదికలతోనే సంబంధిత శాఖ అధికారులకు నివేదికలు పంపించడం సమస్యల సమస్యలుగానే మిగిలిపోయావని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేసేవారు.శుక్రవారం మండల పరిధి నిమ్మలపాడు గ్రామంలో ఇరు వర్గాలకు చెందిన భూ సమస్యను నిమ్మలపాడు గిరిజన గ్రామం వెళ్లి వివాదాస్పదమైన భూములను పరిశీలన చేసి సమస్యలు పరిష్కారానికి తాసిల్దార్ కార్యాలయంలో ఇరు వర్గాలను పిలిపించి ఇరువురి రికార్డులను పరిశీలన చేశారు. మండల పరిధిలో కాశిందరవలస గ్రామములో సుమారు గత 40 సంవత్సరాల నుండి నెలకొన్న కాశిందరవలస గ్రామానికి చెందిన రైతులకు వివాదంలో ఉన్న భూములను పరిశీలన చేసి రైతులతో మాట్లాడారు. పారాది గ్రామానికి చెందిన కొంతమంది దళితులు రైతులు సాగు చేసుకుంటున్నా భూములు పైన వచ్చి వంట పలసహాయాన్ని ఎత్తుకుపోతున్నారని అక్రమ కేసులు పెడుతున్నారని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని రైతుల వద్ద ఉన్న రికార్డులను పరిశీలన చేశారు.తహశీల్దార్ ఎం శ్రీను తో పాటు మండల సర్వేయర్ సతీష్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి లు పాల్గొన్నారు.

## ఎంపీడీవోగా అప్పలనాయుడు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - జామి : మండల అభివృద్ధి అధికారిగా నీలం అప్పలనాయుడు శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఆయన భోగాపురం ఎంపిడివోగా పనిచేస్తూ ఇటీవల జరిగిన బదిలీలలో జామికి వచ్చారు. బాధ్యతల స్వీకరణ అనంతరం సిబ్బందితో సమావేశమయ్యారు. అలాగే ఎంపిపిని, జెడ్పి టీసిలను, ఇతర ప్రజా ప్రతినిధులను కలుసు కున్నారు. ఇక్కడ పనిచేసిన ఎం.సతీష్ ఎస్.కోట ఎంపిడివోగా బదిలీపై వెళ్ళారు. అలాగే మండల తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహ శీల్దార్‌గా మూర్తి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఆయన గంట్యాడ నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. వీరితోపాటు మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా శ్రీధర్ బాధ్యతలను స్వీకరించారు.

## మండల అభివృద్ధికి సాయిశక్తులా కృషి చేస్తాను

### నూతన ఎంపీడీవో కూర్మ నాథ్ పట్నాయక్



విశాలాంధ్ర - మెంటాడ : ఎంపిడివో కార్యాలయమునకు మంచి గుర్తింపు వచ్చేలా అధికారులు సిబ్బంది తమ విధులలో నిబద్ధత తో కూడిన క్రమశిక్షణతో మండల అభివృద్ధికి తమ వంతు సాయి శక్తుల కృషి చేస్తానని సమయపాలనతో ప్రతి అధికారి ప్రజలకు అందుబాటులో ఉండేలాగున చర్యలు చేపట్టి మండలాని అభివృద్ధి పథంలో నడిపిస్తాన ని ఎంపీడీవో బి.ఎస్ కూర్మానాద్ పట్నాయక్ అన్నారు. గురువారం ఆయన మెంటాడ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేపాడ మండలం ఎంపీడీవో గా విధులు నిర్వహించి బదిలీపై మెంటాడ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టానని గ్రామ, మండల స్థాయి ప్రతి ఉద్యోగి తమ విధులను బాధ్యతతో సేవాభావంతో నిర్వర్తించి మండల గ్రామ ప్రజల కు మంచి సేవలు అందించాలని తెలిపారు. తాను కార్యాలయ సిబ్బందితో అధికారులతో సమన్వయంతో పని చేస్తూ అన్ని రాజకీయ పార్టీలతో కార్యాలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించే విధంగా ప్రణాళిక బద్ధంగా ఉంటానని అందుకు సహకరించాలని కోరారు. క్షేత్ర స్థాయి అధికారులు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైతే కఠినంగా వ్యవహరిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు మండల పరిషత్ కార్యాలయంలో నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మండల ప్రజలు తమ తమ సమస్యలను నిర్భయంగా నాకు తెలియచేయచ్చని ఆయన అన్నారు.

## ఏపీటీఎఫ్ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - నెల్లిమర్ల : ఈ నెల 6,7,8 తేదీలలో పూల్ భాగ్ రోడ్డులోని జగన్నాథ కల్యాణ మండపంలో నిర్వహించ నున్న ఏపీటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.హృదయ రాజు, రాష్ట్ర కార్యదర్శి ఎస్. చిరంజీవి రావు కోరారు. నెల్లిమర్ల ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముందుగా మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సభలకు ఉపాధ్యాయులు, విద్యా వంతులు, యువత హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సభలకు రాష్ట్ర మంత్రులు, అధి కారులుతో పాటు ప్రధాన వక్తలుగా సిబిఐ మాజీ డైరెక్టర్ జెడి లక్ష్మి నారాయణ, కేంద్ర గిరిజన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ టివి కట్టి మణి హాజరుకానున్నట్లు వెల్లడించారు. విద్యారంగం ఎదుర్కొంటున్న సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ ఫించను విధానం రద్దు, జాతీయ నూతన విద్యావిధానం 2020పై, జీఓ నెంబరు 117 రద్దు తదితర అంశాలపై చర్చ, తీర్మానాలు చేస్తామని చెప్పారు. సమా వేశంలో ఐఫియా అధ్యక్షుడు వై సత్యం, ఏపీటీఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎ. సదాశివరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. ఈశ్వరరావు, జిల్లా అధ్యక్షులు బలరామ్ నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్. వి. పైడి రాజు, సహ అధ్యక్షురాలు ఎన్. శ్రీదేవి, సంఘం నాయకులు ఎవి. శ్రీనివాసరావు, యు. శ్రీనువాసరావు, కె.బాలకృష్ణ, సిహెచ్. పైడితల్లి, చిన సత్యనారాయణ, సిహెచ్. అప్పలనాయుడు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం వారోత్సవాలు జరపాలి



విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : సమాచార హక్కు చట్టం వారోత్సవాలు జరపాలని జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు దొడ్డి సూర్యారావు, చదలవాడ ప్రసాద్ శుక్రవారం సమాచార హక్కు చట్టం జిల్లా నోడల్ ఆఫీసర్ మరియు డిఆర్ఓ ఎస్ డి ఎ అనితకి తన కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. సమాచార హక్కు చట్టం వచ్చి ఈ నెల 12 నాటికి 19 సంవత్సరములు పూర్తవుతున్న సందర్భంగా విజయనగరం జిల్లాలో సహ చట్టం వారోత్సవాలు జరపాలని, జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయంలో సహచట్టం బోర్డులు ఏర్పాటు చేయాలని, అలాగే పి ఐ ఓ ఏపీఐవో అప్లియేట్ అథారిటీ బోర్డు అన్ని కార్యాలయంలో పెట్టేలా తగు చర్యలు చేపట్టాలని, జిల్లా సమన్వయ కమిటీ సమావేశాలు రెగ్యులర్ గా జరపాలని, అలాగే సమన్వయ కమిటీ లో ఉన్న అందరూ అధికారులు హాజరయ్యేలా తగు ఆదేశాలు జారీ చేయాలని కోరారు, ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ ఎస్డిఏ అనిత మాట్లాడుతూ మీరు ఈ వినతి పత్రం లో పొందుపరిచిన అంశాలన్నీ కూడా తప్పనిసరిగా వరిగణలోకి తీసుకొని తగు ఆదేశాలు జారీ చేస్తానని తెలిపారు.

## డెంకాడ ఎంపీడీవోగా భవాని

విశాలాంధ్ర - డెంకాడ : డెంకాడ మండల అభివృద్ధి అధికారిగా విజయనగరం జిల్లా గంట్యాడ మండలము నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తూ, సాధారణ బదిలీలు 2024 లలో భాగముగా వై. భవాని శుక్రవారం ఉదయం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా మండల ప్రజా పరిషత్, డెంకాడ కార్యాలయము నందు బాధ్యతలను స్వీకరించడము జరిగినది. మరియు విస్తరణాధికారి డి. శ్రీనివాస రావు, మండల పరిషత్ కార్యాలయము నందు జూనియర్ సహాయకులుగా కె.జ్యోతి మరియు టైపిస్టు యం.ఎస్.ఎస్. శ్రీనివాస రావు ఈరోజు బాధ్యతలు స్వీకరించారు .

## హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు, జరిమానా

### విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపిఎస్

విశాలాంధ్ర - భోగాపురం : భోగాపురం పోలీసు స్టేషనులో 2021 సంవత్సరంలో నమోదైన హత్య కేసులో నిందితుడైన భోగాపురం మండలం, కొంగవానిపాలెం గ్రామానికి చెందిన బేపల గోవింద్ కి విజయనగరం మహిళా కోర్టుకమ్ 5వ ఎడిజె కోర్టు జడ్జి శ్రీమతి ఎన్. పద్మావతి జీవిత ఖైదు తో పాటు రూ.2,500/-లు జరిమాన విధిస్తూ అక్టోబరు 3న తీర్పు వెల్లడించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. భోగాపురం మండలం, కొంగవానిపాలెం గ్రామానికి చెందిన నిందితుడు బేపల గోవింద్,(35) ప్రతిరోజు మద్యం సేవించి తన భార్య బేపల మంగమ్మతో గొడవ పడుతూ, వారి పిల్లల బాగోగులు చూసేవాడు కాదు. ఇదే క్రమంలో 15-01-2021 దిన నిందుతుడు తన భార్యతో గొడవ పడి ఆమెను ఇనుప రాడ్డుతో తలపై కొట్టి హత్య చేసినట్లు భోగాపురం పోలీసు స్టేషనులో ఆమె సోదరి ఫిర్యాదు చేయగా అప్పటి భోగాపురం ఎస్ఐ యు.మహేష్ కేసు నమోదు చేసారు. అనంతరం ఈ కేసులో అప్పటి ఇన్స్పెక్టర్ శ్రీధర్ దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టుచేసి, రిమాండుకు తరలించి, న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు.ఈ కేసులో ప్రాసిక్యూషను త్వరతగతిన పూర్తి చేసి నిందితుడికి శిక్షపడే విధంగా చర్యలు చేపట్టామన్నారు. నిందితుడు బేపల గోవింద్ తన భార్యను హత్య చేసినట్లు నేరం రుజువు కావడంతో విజయనగరం మహిళా కోర్టు కమ్ 5వ ఎడిజె కోర్టు న్యాయమూర్తి శ్రీమతి ఎన్.పద్మావతి నిందితుడు బేపల గోవింద్ జీవిత ఖైదు తో పాటు రూ. 2500/-ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించా రన్నారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసువారి తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటరు ఎం.రవీంద్రనాథ్ వాదనలు వినిపించగా, ప్రస్తుత భోగాపురం ఇన్స్పెక్టర్ ఎన్.వి.ప్రభాకర్ పర్యవేక్షణలో కోర్టు కానిస్టేబులు సత్యన్నారాయణ సాక్షులను సకాలంలో కోర్టులో హాజరువర్చారన్నారు. కేసులో త్వరితగతిన నిందితుడికి శిక్షపడే విధంగా వ్యవహరించిన దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ అధికారులను వకుల్ జిందల్ అభినందించారు.

## రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్. తైక్వాండో పోటీలకు బొబ్బిలి క్రీడాకారులు ఎంపిక

విశాలాంధ్ర - బొబ్బిలి : ఈ నెల 6, 7, 8 తేదీలలో చిత్తూరు జిల్లా తిరుపతిలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి ఎస్.జి. ఎఫ్. తైక్వాండో పోటీలకు అండర్ 14 విభాగంలో బి.వరలక్ష్మి, (సురేష్ స్కూల్) అండర్ 17 విభాగంలో డి ఆదిత్య, సోమేశ్ ( శ్రీ చైతన్య టెక్నో స్కూల్) యాదవ్, (శ్రీ చైతన్య టెక్నో స్కూల్) ఎస్. శివరామకృష్ణ ( నారాయణ టెక్నో స్కూల్) పాల్గొంటున్నట్లు బొబ్బిలి తైక్వాండో సీనియర్ కోచ్ బంకురు ప్రసాద్ తెలిపారు ఈ క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో జరుగు పోటీలకు ఎంపిక కావడం తో కూటమి ఎమ్మెల్యే తైక్వాండో క్లబ్ అధ్యక్షులు బేబీ నాయన క్రీడాకారులను ప్రత్యేక అభినందనలు తెలుపుతూ మరిన్ని విజయాలు సాధించాలని కోరారు.

## ఎల్.కోట ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన ఎస్.అప్పారావు

విశాలాంధ్ర - లక్కవరపుకోట : లక్కవరపు కోట ఎం.పి.డి. ఓగా ఎస్.అప్పారావు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తాజా బదిలీలు చేపట్టిన సందర్భంగా ఎస్ అప్పారావు పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం ఎం. పి. డి.ఓ విధులు నిర్వర్తించి ఎల్కోటకు బదిలీపై వచ్చామన్నారు. ఈ సందర్భంగా ఎం.పి.డి.ఓ తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఎక్కడ ఇప్పటివరకు ఎం.పి.డి.ఓ పనిచేసిన కే.రూపేష్ పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం బదిలీ అయిన సందర్భంగా తనకెక్కడ బదిలీ అయిందని తెలిపారు. మండలంలో గల ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, కార్యాలయ సిబ్బంది, మండల ప్రజలు, సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించుటకు కృషి చేస్తానని తెలిపారు. ఇప్పటివరకు పంచాయతీ విస్తరణ అధికారిగా విధులు నిర్వర్తించిన జి జ్ఞానేశ్వరరావుకు పూసపాటిరేగా బదిలీ అయిన స్థానంలో విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం నుంచి కె ఎస్ ఎస్ కుమార్ ఎక్కడికి బదిలీపై వచ్చారని ఎంపీడీవో తెలిపారు.

## పౌర సేవలను మరింత చేరువ చేయాలి

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : పనితీరును మెరుగుపరుచుకుని పౌర సేవలను మరింత చేరువ చేయాలని సచివాలయ కార్యదర్శిలకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పి.నల్లనయ్య దిశా నిర్దేశం చేశారు. ఈరోజు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఎడ్యుకేషన్ కార్యదర్శులతో సమావేశమయ్యారు. ఇప్పటి వరకు సచివాలయం ద్వారా ఎన్ని ప్రజా సమస్యలు నమోదయ్యాయి, వాటిలో ఎన్నింటిని పరిష్కరించారని అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా ప్రజాసమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. అలాగే సచివాలయ పరిధిలో దీర్ఘకాలంగా పన్నులు కట్టలేని వారి వివరాలు సేకరించి పన్నులు కట్టే విధంగా చైతన్యం తీసుకురావాలన్నారు.

## చీపురుపల్లి ఆర్డీవోగా బి.వెంకట సత్యవాణి

విశాలాంధ్ర - చీపురుపల్లి : చీపురుపల్లి రెవెన్యూ డివిజన్ ఆర్డీవోగా బుత్తుల వెంకట సత్యవాణి బదిలీపై వచ్చారు. ఈమె చీపురుపల్లి ఆర్డీవోగా సెప్టెంబర్ 27వ తేదీన బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆమె వ్యక్తిగత కారణాల వలన అక్టోబర్ 4 వరకు సెలవులో ఉన్నారు. మరల అక్టోబర్ 4వ తేదీన చీపురుపల్లి ఆర్డీవోగా బుత్తుల వెంకట సత్యనారాయణ పూర్తిస్థాయి బాధ్యతలను తమ విధులను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె విశాలాంధ్ర ప్రతినిధితో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమునకు పెద్దపీట వేస్తామన్నారు. అలాగే ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కబ్జాలకు గురికాకుండా ఉన్న సమాచారం మేరకు చట్ట పరిధికి లోబడి తగు చర్యలు తీసుకుంటామన్నారు. రెవెన్యూ డివిజనల్ పరిధిలో ఎక్కడైనా పెండింగులో ఉన్న భూమి వివాదాలు ను పరిష్కరించడం పట్ల దృష్టి సారిస్తా మన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ ప్రజలు ప్రదక్షిణలు చేయకుండా త్వరితగతన పనులు జరిగేలా చర్యపడతామన్నారు.

## మెరకముడిదాం ఎంపీడీఓగా భాస్కర్‌రావు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - మెరకముడిదాం : మెరకముడిదాం మండల నూతన ఎంపిడిఓ గా జి భాస్కర్ రావు శుక్రవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గరివిడి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పని చేసి మెరకముడిదాం మండలానికి బదిలీపై రావటం జరిగింది. మెరక ముడిదాం ఎంపిడిఓగా పని చేసిన ఎం.రత్నం రామభద్రపురం మండలానికి ఎంపిడిఓ గా బదిలీపై వెళ్లారు. నూతనంగా విచ్చేసిన ఎంపిడిఓ భాస్కర్ రావుకు సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

**మహారాజశ్రీ బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**I.P10/2024**

కోరాడ కృష్ణవెంకట సంతోష్ కుమార్ ...పిటిషనర్
And :
కాకల నీరజ వగైరాలు ... రెస్పాండెంట్స్

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇందలి పిటిషనర్ పై నెంబర్ ఇంసాల్వన్సీ పిటిషన్ దాఖలు చేసి అతనిని ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరియున్నారు. ఇందులకు యెవ్వరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల సదరు పిటిషన్ వాయిదా తే.15-10-2024దిన ఉదయం గం.10.30 ని.లకు శ్రీ కోర్టు వారి యెదుట హాజరు అయి తమ తమ అభ్యంతరములు తెలియ జేసుకోగలరు.

**(శ్రీ కోర్టు వారి ఆదేశము ప్రకారము)**
తిరుపతి పాణిగ్రాహి
అడ్వకేట్, బొబ్బిలి
సెల్ : 9440180660

## గంజాయిపై ప్రత్యేక నిఘా

### కోడిపందాలు, పేకాటలపై ఉపేక్షించేది లేదు

### రూరల్ సీఐ బి.లక్ష్మణరావు



విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : గంజాయి పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడమైనదని, సైబర్ నేరాలపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, కోడిపందాలు, పేకాటలపై ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని రూరల్ సీఐ బి లక్ష్మణరావు తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం యువత మాదకద్రవ్యాల పై ఆసక్తి చూపడం చాలా బాధాకరమన్నారు. రానున్న కాలంలో తన పరిధిలో ఉన్న అన్ని కళాశాలలో గంజాయి, తదితర మాదక ద్రవ్యాల పై పూర్తిస్థాయిలో ప్రతి తరగతిలో కూడా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు చేస్తున్న కార్యకలాపాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. రానున్న పండగల నేపథ్యంలో కోడిపందాలు, పేకాట, అక్రమ మద్యంపై పూర్తిస్థాయిలో దృష్టిసారిసున్నామన్నారు. గ్రామాల్లో పండుగల నేపథ్యంలో ఎటువంటి గొడవలు లేకుండా చూసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు వాహనాల తనిఖీ నిర్వహించి నేరస్తులను గుర్తించేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. దొంగతనాల నిర్మూలనకు రాత్రిపూట గస్తీ పెంచుతామన్నారు. ప్రస్తుతం యువత అతివేగంతో ప్రయాణం చేస్తున్నారని అది ఎంతో ప్రమాదకరమన్నారు.

## వనం గుడి పైడితల్లమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలు



విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : దసరా మహోత్సవాలు సందర్భంగా పట్టణంలోని రైల్వేస్టేషన్ దారి శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయం లో భక్తులతాకిడిఅధికమయింది. దేవాలయంలో కొలువైన శ్రీ దుర్గాలమ్మవారు భక్తులకు శ్రీ గాయత్రీ దేవి గా దర్శనం ఇచ్చారు.ఆలయ వేదపండితులు సాయికిరణ్ శర్మ,వి.నరసింహమూర్తి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు శ్రీచక్రార్చనపూజలు నిర్వహించారు.

**పైడితల్లమ్మను దర్శించుకున్న ఆలయ ధర్మకర్త పూసపాటి అశోక్**

శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు పురస్కరించుకొని మాజీ కేంద్రమంత్రి, పైడితల్లి అమ్మవారి ఆలయం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతి రాజు, సునీలా గజపతిరాజు దంపతులు చెదురు గుడికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. పూజలనంతరం అర్చకులు అశోక్ గజపతి రాజుకు ఆలయ సాంప్రదాయాలను పాటిస్తూ తలపాగాచుట్టారు. వేదపండితాశీర్వచనం తదుపరి దేవస్థానం ఇఓ డివివి ప్రసాదరావు అశోక్ గజపతి రాజు దంపతులను ఉచిత రీతిని సత్కరించారు. అమ్మవారి ప్రసాదం అందజేశారు. అయిదేళ్ళు గా గత ప్రభుత్వం ఆలయాలకు కనీసం రంగులు వేయకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈఏడాది ఉత్సవాలను ప్రజలు విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.

**OMKARA** ASSETS RECONSTRUCTION Pvt. Ltd.
**ఓంకార అసెట్స్ రికన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
CIN: U67100TZ2014PTC020363 రిజిస్టర్డ్ ఆఫీస్: 9, ఎం.పి.నగర్, 1వ వీధి, కొంగు నగర్ ఎక్స్‌టెన్, తిరుపూర్ 641607. ఫోన్ నెం.04212221144
కార్పొరేట్ ఆఫీసు: కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి.కేల్కర్ మార్గ్, ఆర్.జి.గడ్కరీ చౌక్, దాదర్ (వెస్ట్), ముంబై-400028.

(అనుబంధం-IV-A) (నిబంధన 8(6) మరియు 9(1)ని చూడండి) స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన ఇ-వేలం తేదీ: అక్టోబర్ 25, 2024

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నియమంతో చదవగల ద సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.**

[illegible]

| రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు | స్థిరాస్తి వివరణ | బాకీపడిన బకాయిలు రూ.లలో | డిమాండ్ నోటీసు తేది / స్వాధీనతా తేది | రిజర్వు ధర (రూ.) | ధరావత్తు (రూ.) | తనిఖీచేయు తేది & సమయం | పెంపుదల మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1) మహ్మద్ అబ్దుల్ రెహమాన్ తండ్రి జహరుద్దీన్ మొహమ్మద్ (రుణగ్రహీత) (రుణగ్రహీత/తాకట్టుదారు) 2) మహ్మద్ సజియా భర్త మహ్మద్ అబ్దుల్ రెహ్మాన్ (సహ-రుణగ్రహీత) | పద్మావతినగర్, విజయనగరం మునిసిపాలిటీ మరియు జిల్లా, విజయనగరం 535002లోని సర్వే నెం.110/3, ... ఫ్లాట్ నెం.ఎస్1 ... రెసిడెన్షియల్ యూనిట్ మొత్తం. ... యొక్క ప్రాంతం: 1150 చ.అ.లు | 30.09.2024 నాటికి రూ.73,62,607/- ... బకాయిలు 48,06,644/- 30.09.2024 నాటికి రూ.25,55,963/- | 06.04.2022 / 24.06.2024 భౌతికంగా | Rs. 24,30,000/- | Rs. 2,43,000/- | 17-10-2024 1:00 P.M to 4:00 P.M. | Rs. 25,000/- |

ధరావత్తు చెల్లింపు & బిడ్ ఫారం సమర్పించుటకు చివరి తేదీ: తేది: 24-10-2024న సా.6.00గం.ల వరకు | వేలం తేదీ & సమయం: తేది.25-10-2024, సమయం: ఉ.8.00గం.ల నుండి సా.5.00గం.ల వరకు

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు దయచేసి http://omkaraarc.com/auction.php లో కల్పించిన లింక్‌ను చూడండి.
1) ... "మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హెల్ప్‌లైన్: +91-7291981124/25/26, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions.com లేదా శ్రీ.భావిక్ పాండ్యా, మొబైల్: 8866682937, ఇ మెయిల్: maharashtra@c1india.com.
2) ... అధికారి ఆశిష్ నాంగియా (మొబైల్ -9323642445), ఇ-మెయిల్: ashish.nangia@omkaraarc.com లేదా పైన పేర్కొన్న చిరునామాలో పనిదినాలలో కార్యాలయ వేళల్లో సంప్రదించవచ్చు.

**సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) క్రింద అమ్మకం కొరకు చట్టబద్ధమైన ప్రకటన**

[illegible]

తేది: 04 అక్టోబర్, 2024
ప్రదేశం: ముంబయి
సం/- అధీకృత అధికారి, ఓంకార అసెట్స్ రికన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్
(ఓంకార పిఎస్26/2021-22 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంలో వ్యవహరిస్తున్నది)

## హమ్మయ్య..
## ఎట్టకేలకు గోతులను కప్పారు..

విశాలాంధ్ర - జామి : మండలంలోని భీమసింగి వంతెనపై పెద్ద పెద్ద గోతులు ఏర్పడి ప్రమాదకరంగా రహదారి తయారైంది. ఇప్పటికే అనేకమంది ఈగోతులను గమనించకపోవడంతో ప్రమాదాలకు గురయ్యారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిశీలించిన జామి ఎస్ఐ వై.వి. జనార్ధన్,స్థానిక టీడీపీ నేతలు బండారు పెద్దబాబు, పోలిపర్తి స్వామి నాయుడు, దనియాల పైడిరాజు, కొట్యాడ రవిలు కలిసి విశాఖ-రాయపూర్ హైవే ప్రతినిధులతో మాట్లాడారు. వారి సహకారంతో పెద్దపెద్ద గోతులను పూర్తిగా కప్పించారు. ఇది చూసిన ప్రయాణీకులు వారికి ధన్యవాదాలు తెలియజేసారు.

# జిల్లా అవసరాలకు తగినంత ఇసుక సిద్ధం : జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



విశాలాంధ్ర - విజయనగరం : జిల్లాలో నిర్మాణాలు నిరాఘాటంగా కొనసాగేందుకు వీలుగా తగినంత ఇసుక అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. ఇది ఆరునెలల జిల్లా అవసరాలకు సరిపోతుందని చెప్పారు. జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం శుక్రవారం తమ ఛాంబర్‌లో నిర్వహించారు. జిల్లాలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఇసుక, జిల్లా అవసరాలు, స్టాక్ పాయింట్లు, డీసిల్టింగ్, కొత్త ఇసుక రీచ్‌లు, రవాణా ఏర్పాట్లు, నిఘా తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇసుక రవాణాకు రిజిష్టర్ చేసుకున్న స్థానిక వాహనాలకు మాత్రమే అనుమతించాలని ఆదేశించారు. బుక్ చేసుకున్న ఇసుకకు సరిపడేంత వాహనాన్ని మాత్రమే తీసుకురావాలని, ఈ మేరకు యాప్‌లో మార్పులు చేయాలని సూచించారు. జిల్లాలో రానున్న ఆరు నెలల అవసరాలకు సరిపడేటంత ఇసుక అందుబాటులో ఉందని చెప్పారు. వంగర మండలం కొండచాకరాపల్లివద్ద లభ్యమయ్యే 75వేల మెట్రిక్ టన్నుల ఇసుకలో 45వేల మెట్రిక్ టన్నులను బొబ్బిలి స్టాక్ పాయింట్‌కు తరలించాలని ఆదేశించారు. మిగిలిన 30వేల టన్నుల ఇసుకను కొత్తగా ఏర్పాటు చేయనున్న చీపురుపల్లి స్టాక్ పాయింట్ వద్ద అందుబాటులో ఉంచాలని, వీలైనంత త్వరగా ఈ స్టాక్ పాయింట్‌ను ప్రారంభించాలని సూచించారు. తెర్లాం మండలం కుసుమూరు వద్ద సుమారు 17వేల టన్నులు, సంతకవిటి మండలం తమరాడ వద్ద 47,000 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, ఈ రెండు ఇసుక రీచ్‌లనుంచి తవ్వకాన్ని మొదలు పెట్టాలని ఆదేశించారు. రేగిడి ఆమదాలవలస మండలం పొర్లి వద్ద అందుబాటులో ఉన్న ఇసుక రీచ్‌పై సర్వే చేసి, ఇసుక తవ్వకానికి సిద్ధం చేయాలన్నారు. ఇసుక రీచ్‌లవద్ద సిసి కెమేరాలను ఏర్పాటు చేయడంతోపాటు, డ్రోన్ కెమేరాతో నిఘా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, ఏఎస్‌పి సౌమ్యలత, ఇరిగేషన్ ఎస్ఈ వి.సుధాకర్, డిటిసి మణికుమార్, గ్రౌండ్ వాటర్ డిడి దుర్గాప్రసాద్, విజయనగరం ఆర్‌డిఓ డి.కీర్తి, చీపురుపల్లి ఆర్‌డిఓ బత్తుల వెంకట సత్యవాణి, బొబ్బిలి ఆర్‌డిఓ వివిఎస్ఎస్ రామ్మోహన్, గనులశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు ప్రజలతో కలిసి మెలసి ఉండాలి : డీఎస్పీ రాఘవులు

విశాలాంధ్ర - వంగర : ప్రజలతో పోలీసులు మమేక మవ్వాలని చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు అన్నారు. శుక్రవారం నాడు మండలంలో లక్ష్మిపేట ఎస్సీ హత్యకేసు వాయిదా సందర్భంగా వచ్చారు.అనంతరం వంగర పోలీసుస్టేషన్‌ను సందర్శించారు.అనంతరం ఆయన పోలీసులకు పలు సూచనలుచేశారు. పోలీసులు ప్రజలతో కలసి మెలసి ఉండాలని పలు సూచనలు చేశారు. ప్రజలకు అవగాహన, సేవా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. విధుల్లో ఉన్న సమయంలో మహిళల రక్షణ, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ చట్టాలు, డయల్ 112బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలు, అంటరానితనం, సోషల్ మీడియా , సైబర్ క్రైమ్ ద్వారా జరుగుతున్న నేరాలు, తదితర సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సోషల్ మీడియా ద్వారా ఎవరైనా అపదలో ఉన్నారని తెలిసినప్పుడు పైఅధికారికి తెలియజేసి సహాయం అందించాలన్నారు. కమ్యూనిటీ పోలిస్ విధానంలో ముందుకు సాగాలన్నారు. ప్రజల క్షేమం కోసమే పోలీస్ వ్యవస్థ నిర్మితమైనట్లు తెలియ జేయాలన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే వారు సమస్య చెప్పేటప్పుడు మర్యాదగా మాట్లాడి సమస్య పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు, అవగా హన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ముందుగా లక్ష్మింపేట గ్రామంలో శాంతిభద్రతలు పై ఆరా తీశారు.అనంతరం కోర్టు వాయిదా తదుపరి వంగర పోలీస్‌స్టేషన్ ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట రాజాం రూరల్ సీఐ హెచ్.ఉపేంద్ర రావు, ఎస్ఐ షేక్ శంకర్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మత్తులో జీవితాలను నాశనం చేసుకోవద్దు : ఎస్ఐ దామోదర్‌రావు

విశాలాంధ్ర - చీపురుపల్లి : మత్తు పానీయాలు, మత్తు పదార్థాలు కి అలవాటు పడి నేటి యువత వారి ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకోవద్దని చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదర్ రావు అన్నారు. సంకల్పం కార్యక్రమంలో భాగంగా చీపురుపల్లి మండలంలోని పీకే పాలవలస గచ్చలవలస గ్రామాల్లో శుక్రవారం నాడు ఎస్సై తన సిబ్బందితో పర్యటించి గ్రామంలో యువతకు గ్రామస్తులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలు కావడం వలన ప్రాణాలు పోగొట్టుకున్న సమయంలో ఆయా కుటుంబాలు పెద్దదిక్కులు కోల్పోవలసి వస్తుందన్నారు. అంతేకాకుండా ప్రత్యేకించి ఎంతో భవిష్యత్తు కలిగిన యువకులు గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిస కావడం వలన ఆరోగ్యంతో పాటు భవిష్యత్తు కూడా నాశనం అవుతున్నాయి అన్నారు. ఆ మత్తులో యువత చట్టాలను అతిక్రమించి నేర చరిత్రలకు పాల్పడడం వంటి సంఘటనలు జరుగుతున్నాయి అన్నారు. అందువల్ల యువత మత్తుకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా గంజాయి వంటి మత్తు పదార్థాలు అమ్మిన, రవాణా జరిపిన తెలిసిన యువత,గ్రామస్తులు తమకు సమాచారం అందించాలని ఎస్సై కోరారు. అంతేకాకుండా గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు గాని, కొత్త వ్యక్తులు గాని సంచారం జరిపితే వారిపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా సూచించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడి తేలుకోలేని పరిస్థితుల్లో ఉన్నవారు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వారిని ప్రత్యేక కౌన్సిలింగ్ ద్వారా ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే అవకాశం ఉందని ఎస్సై వివరించారు ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు యువత పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ముగిసిన నియోజకవర్గ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : శృంగవరపుకోట పట్టణంలోని పి ఆర్ షటిల్ కోర్టులో శుక్రవారం ఉదయం 8.00 గంటలకు ఎస్ కోట నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ బాలురు, బాలికల అండర్14,17 బ్యాడ్మింటన్ పోటీలు మరియు సెలక్షన్స్ అంగరంగ వైభవంగా చాలా రసవత్తరంగా జరిగాయి అని ఎస్ కోట మండల కోఆర్డినేటర్, ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు. ఈ పోటీలను పి ఆర్ షటిల్ కోర్ట్ సభ్యులు రాష్ట్రస్థాయి క్రీడాకారులు కొమ్మూజు శ్రీను, మట్టా ప్రకాష్, మంథా సుబ్బారావు, కె. శ్రీనివాసరాజు, విన్నకోట మురళి ఐ .తిరుపతిరావు, బుగత అప్పలరాజు, ఫిజికల్ డైరెక్టర్ పొట్నూరు శ్రీరాములు లాంచన ప్రా యంగా ప్రారంబించి , వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు . ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు ఆర్. జగదీశ్వరరావు, అప్పలనాయుడు,పి. వెంకట్రావు,వి. వెంకటరమణ వివిధ పాఠశాలలు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ మరియు సెలెక్షన్స్ లో ఎస్ కోట నియోజకవర్గం లో ఉండే 5 మండలాల నుండి ఎల్ కోట, వేపాడ, జామి, కొత్తవలస, ఎస్ కోట నుండి 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు అని .వీరిలో 20 మంది క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగిందని, ఈ ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరగబోవు జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ బ్యాడ్మింటన్ పోటీలలో శృంగవరపుకోట నియోజకవర్గం తరపున ప్రాతినిధ్య వహిస్తారని అన్నారు . పాల్గొన్న క్రీడాకారులకు పిఆర్ షటిల్ కోర్ట్ సభ్యులు అరటిపళ్ళు బిస్కెట్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ మొదలైనవి సమకూర్చారు అని శ్రీరాములు తెలిపారు.

## ఒకే దేశం... ఒకే విద్యా విధానంను ప్రవేశపెట్టాలి

విశాలాంధ్ర - బొబ్బిలి : ఒకే దేశం ఒకే విద్యావిధానాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టాలని ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జెసి.రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఏపిటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన జోనల్ సమావేశంలో జె సి రాజు మాట్లాడుతూ ఒకేదేశం ఓకేవిద్యార్థి అనే విధానాన్ని అమలు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశానికి అంతటా వర్తించే కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశ పెట్టినప్పుడే ప్రతి విద్యార్థికి న్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోనే విద్యావ్యవస్థ ఉన్నప్పుడే పేదవారికి, ధనవంతులకు ఒకే విద్యావిధానం అమలు చేసినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. దేశంలో ఉన్న ప్రతివిద్యార్థికి నాణ్యమైన విద్యను అందించవచ్చని అన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులు జోగినాయుడు మాట్లాడుతూ జాతీయ విద్యావిధానం 2020 ను రద్దుచేసి కొఠారి కమిషన్ సిఫార్సులను అమలు చేసి దేశమంతటికి ఒకే విద్యావిధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి పద్మ మాట్లాడుతూ పాఠశాలల్లో బోదనేతర పనులైన అనేక యాప్ లను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నిర్వహించటం వల్ల తీవ్రమైన వత్తిడికి గురవుతున్నారు. విద్యాబోధన మీద దృష్టి కేంద్రీకరించలేక పోతున్నారని, బోధనేతర పనులు విద్యాబోధనకు ఆటంకంగా ఉన్నాయని తక్షణమే ప్రభుత్వం వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. వివిధ తరగతులకు సిలబస్ భారాన్ని తగ్గించాలన్నారు." ఎండింగ్ బకాయిలను డి ఏ లను పి ఎఫ్ లను చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో వివిధమండలాల నాయకులు జిల్లా కార్యదర్శి పీటర్, ఎల్లయ్య, లక్ష్మణ రావు, శ్రీను, రామ కృష్ణ, సింహాచలం, పరసునాయుడు, భక్త దర్శనం, సి హెచ్ ప్రసాద్ , ఎం జగన్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మద్యం విధానంపై విమర్శలు
### - భారీగా పెరిగిన రిటైల్ ఎక్సైజ్ పన్ను
### - మద్యం దుకాణాల నిర్వహణ కష్టమేనంటున్న మద్యం వ్యాపారులు

విశాలాంధ్ర - భోగాపురం : ప్రభుత్వం నిర్వహిస్తున్న మద్యం దుకాణాలు స్థానంలో ప్రయివేట్ వ్యక్తులకు మద్యం షాపులు అప్పగించేందుకు ప్రభుత్వం నూతన మద్యం పాలసీకి తీసుకువచ్చింది. అయితే ఈ మద్యం విధానం ఏమి బాగాలేదని మద్యం వ్యాపారులు అంటున్నారు. గతంలో ఒక మద్యం దుకాణం కోసం దరఖాస్తు రుసుము యాభై వేలు చెల్లించేవారమని దానిని ఇప్పుడు అమాంతంగా పెంచి 2 లక్షలు రూపాయలు ప్రభుత్వం వసూలు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత విధానంలో మండలంలో ఏయే గ్రామాలలో మద్యం దుకాణాలు నిర్వహించాలో గెజిట్ లో తెలిపేవారు. ఆయా గ్రామాలకు సంబంధించి షాపులకు మద్యం వ్యాపారులు దరఖాస్తులు చేసుకునేవారు. కానీ ప్రస్తుత విధానంలో మండలానికి సంబంధించి ఎక్కడైనా దుకాణాలు పెట్టుకోవచ్చు అని అంటున్నారని, మద్యం అమ్మకాలు ఎక్కువగా ఉన్న చోటే అందరు షాపులు పెట్టడానికే పోటీ పడతారని, దీంతో షాపులు దక్కించుకున్న వ్యాపారులు గొడవలు పడే పరిస్థితే ఎదురౌతుందని అసహనం వ్యక్తం చేసారు. గతంలో రిటైల్ ఎక్సైజ్ పన్ను ఒక దుకాణం కోసం రెండు సంవత్సరాలకు 90 లక్షలు చెల్లించే వారమని, ఇప్పుడు రెండు సంవత్సరాలకు కోటి ముప్పయ్ లక్షలు చెల్లించాలని వాపోయారు. ఇవేకాకుండా మధ్యలో చాలా రకాల పన్నులు చెల్లించాలని అన్నారు. ప్రభుత్వం వీలైనంత డబ్బులు పిండుకోవడానికే చూస్తుందని ఇలా ఐతే మద్యం వ్యాపారం చేయడం కష్టమేనని అంటున్నారు. నూతన మద్యం పాలసీలో ప్రభుత్వం మద్యం ధరలు తగ్గించిందని ఈ నేపథ్యంలో మద్యం అమ్మకాలు కూడా గణనీయంగా తగ్గుతాయన్నారు. ఇవే కాకుండా మూలిగిన నక్క మీద తాటిపండు పడ్డట్టు అనధికారికంగా చాలా మంది అధికారులకు ప్రతీ నెల ముడుపులు చెల్లించాల్సిందేనని అన్నారు.

## కోనేరులో ప్రమాదవశాత్తు కాలు జారిపడి వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర - గంట్యాడ : గంట్యాడ మండలం బుడతనాపల్లి గ్రామంలో కోనేరులో శుక్రవారం తేలియాడుతున్న మహిళ మృతదేహం అదే గ్రామానికి చెందిన జాగా నాగమ్మ అనే వృద్ధురాలుగా గుర్తించడం జరిగిందని శుక్రవారం సాయంత్రం గంట్యాడ పోలీసులు తెలిపారు వృద్ధురాలు నాగమ్మ కొంతకాలంగా ఫిట్స్ వ్యాధితో బాధపడుతుందని చెప్పారు స్మశాన వాటిక దగ్గర కోనేరులో బహిర్ భూమికనే వెళ్లి కాలుజారి పడి మృతి చెంది ఉండవచ్చునని కుటుంబ సభ్యులు ఫిర్యాదులో తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గంట్యాడ పోలీసులు తెలిపారు వృద్ధురాలు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తము జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించడం జరిగిందని తెలిపారు.

## 13 కోట్లు 40 లక్షల రూపాయలతో పారాది వంతెన నిర్మాణ పనులు పునః ప్రారంభం చేసిన ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర - బొబ్బిలి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అందులో భాగంగానే పారద వంతెన పనులు నిర్మాణానికి 13 కోట్ల 40 లక్షల నిధులు మంజూరు చేశారని ప్రజలంతా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అండగా ఉండాలని కూటమి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కేకే.రంగారావు (బేబినాయన) పిలుపునిచ్చారు. మండలం, పారాది గ్రామం వద్ద వేగావతి నదిపై వంతెన నిర్మాణానికి ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) చేతులమీదుగా పనులు పునఃప్రారంభించారు. మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు గతంలో మంజూరు చేయించిన నిధులకు అదనంగా 6 శాతం జీఎస్టీ మరియు డైవర్షన్ రోడ్డు కి కలిపి ఇప్పుడు 13 కోట్ల 40 లక్షల నిధులు తో నిర్మాణం ప్రారంభించారు. రెండు రాష్ట్రాల రహదారులకు ప్రధాన మార్గం అయిన ఈ వంతెన యొక్క సమస్య తీవ్రతను ఎమ్మెల్యే బేబీనాయన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి వివరించి, త్వరితగతిన నిధులు మంజూరు అయ్యేలా సహకరించాలని కోరారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడుతూ తమ తాత ఉమ్మడి మద్రాసు రాష్ట్రం ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిర్మించినటువంటి ఈ వంతెన పునఃనిర్మాణ పనులు తన హయాములో జరగడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు..అలాగే, వంతెన నిర్మాణం వచ్చే ఏడాది వర్షాకాలంలోపు పూర్తిచేసే విధంగా చూడాలని ఎమ్మెల్యే బేబీనాయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, రొంపిల్లి గ్రామ సర్పంచ్ బవిరెడ్డి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత అనుగ్రహం ప్రజలందరిపైనా ఉండాలి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పోలీసు బ్యారెక్స్ లో కొలువైవున్న శ్రీ దేవీ దండుమారమ్మ ఆలయాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మరియు 5వ బెటాలియన్ కమాండెంట్ శ్రీమతి మల్లికా గార్గ్, ఐపిఎస్ దంపతులు సందర్శించి, ఆలయంలో శ్రీ దేవీదండుమారమ్మ మరియు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ మరియు నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, బెటాలియన్ కమాండెంట్ మల్లికాగార్గ్ దంపతులకు ఆలయ సంప్రదాయం ప్రకారం వేద పండితులు, ఆలయ కమిటీ, నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీసు అధికారులు, సిబ్బంది కలశంలోను, మేళ, తాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఎస్పీ దంపతులు శ్రీ దేవీదండు మారమ్మ మరియు ఆలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి వేడుకల్లో పాల్గొని, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించగా, వేద పండితులు ఎస్పీ దంపతులు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బందికి తీర్థ ప్రసాదాలు అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - దశర ఉత్సవాలను ప్రజలు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తూ, దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేపడుతున్నారన్నారు. అదే విధంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అందుకుంటున్న శ్రీ దేవీ దండుమారమ్మ ఆలయాన్ని సందర్శించి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. అదే విధంగా దేవి దండు మారమ్మ, దుర్గాదేవిల అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని, అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎస్బీ సిఐ ఎవి లీలారావు, మహిళా పిఎస్ సిఐ ఈ. నర్సింహమూర్తి, ఆర్ఐలు ఎన్. గోపాల నాయుడు, టి.భగవాన్, ఆర్.రమేష్ కుమార్, ఆర్ఎస్ఐలు రామారావు, రామకృష్ణ, మంగలక్ష్మి, కమిటీ సభ్యులు పి.తాతరాజు, రవీశ్వరుడు, అప్పన్న, శివశంకర్ మరియు ఇతర సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపాలని పోలిస్ సిబ్బందికి డిఎస్పీ ఆదేశం

విశాలాంధ్ర - తెర్లాం : తెర్లాం పోలీస్టేషన్‌లో బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు శుక్రవారం విలేకర్ల తో ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ విజయనగరం జిల్లా ఎస్పీ వకీల్ జిందాల్ ఉత్తర్వులు మేరకు గంజాయిపై అవగాహన సదస్సు నిర్వహిస్తు న్నామని, యువత తప్పుడు త్రోవలోనికి వెళ్లకుండా గంజాయి, డ్రగ్స్ వాటికి అలవాటు పడి వాళ్ల జీవితాలు నాశనం కాకూడదు అనే ఉద్దేశంతో " సంకల్పం" అనే కార్యక్రమం ఎస్పీ మొదలు పెట్టారు అని ఆ కార్యక్రమాన్ని ప్రజల్లోనికి తీసుకుని వెళ్లి యువతను చైతన్యం పరచి ప్రతి గ్రామం లో , ప్రతి కాలేజ్ లో కూడా ఎవెర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.అలాగే గంజాయి మీద ఉక్కుపాదం మోపడానికి ఎస్పీ ఆదేశాలు మేరకు బొబ్బిలి సబ్ డివిజన్ పరిధిలో 3 స్టాటిక్ చెక్ పోస్టులు 1.బొబ్బిలి లో పాతబొబ్బిలి వద్ద ఒక చెక్ పోస్ట్, 2.రామభద్రపురం మండలం కొట్టక్కి వద్ద ఒక చెక్పోస్ట్, 3.గజపతినగరం సర్కిల్ లో పిట్టాడ జంక్షన్ వద్ద ఒక చెక్ పోస్టు ఏర్పరచడం అయింది.ప్రతి రోజూ మూడు చెక్పోస్టులు వద్ద సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యం లో సర్ప్రైజ్ చెకింగ్ ఉంటుంది అని తెలిపారు. అలాగే ఎవరయితే గంజాయి త్రాగడానికి అలవాటు పడిన వారు ఉన్నారో వారి పై కేసులు నమోదు చెయ్యకుండా వాళ్ళని డీహెడ్రిక్షన్ సెంటర్లకు పంపిస్తూ వాళ్ళలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.అలాగే గంజాయి ని ఎవరయితే రవాణా చేసిన వారు కానీ , పండించిన వారు మీద కానీ హిస్టరీ షీట్స్ ఓపెన్ చేసి వాళ్ళమీద పూర్తి నిఘా పెట్టీ గంజాయిని లేకుండా ప్రయత్నం చేస్తున్నామని డీఎస్పీ తెలిపారు. వీరితో పాటు సి ఐ నారాయణ రావు, తెర్లాం ఎస్. ఐ సాగరబాబు పాల్గొన్నారు.

## మరణించిన పోలీసు హెడ్ కానిస్టేబులు కుటుంబానికి 'చేయూత'ను అందజేసిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - విజయనగరం : విజయనగరం జిల్లా పోలీసుశాఖలో పని చేసి, ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబులు కుటుంబానికి "చేయూత"ను అందించేందుకు పోలీసు సిబ్బంది ప్రోగు చేసిన మొత్తాన్ని జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్, శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - పోలీసుశాఖలో పని చేస్తూ ప్రమాదవసాత్తు లేదా ఆకస్మికంగా లేదా అనారోగ్యంతో మరణించిన పోలీసు కుటుంబాలు అర్ధంతరంగా తమ కుటుంబ యజమానిని కోల్పోయి, ఆర్థికంగా నష్టపోయిన సమయంలో వారికి ప్రభుత్వం నుండి బెనిఫిట్స్ అందేంత వరకు వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకొనేందుకు పోలీసు శాఖకు చెందిన ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, కొంత మొత్తాన్ని ప్రోగు చేసి, వారి కుటుంబాలకు "చేయూత"గా అందజేయడం అభినందనీయమన్నారు. ఈ తరహా చర్యలు చేపట్టడం వలన పోలీసు ఉద్యోగుల్లో ఐకమత్యం పెరగడంతోపాటు, వారి కుటుంబాలకు అండగా ఉన్నామన్న భరోసా లభిస్తుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అన్నారు.రేగిడి ఆమదాలవలస పోలీసు స్టేషనులో హెడ్ కానిస్టేబులుగా పని చేసిన పి.నారాయణరావు అనారోగ్య కారణాలతో ఆగస్టు 30న మరణించగా, వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొనేందుకు రూ.1,49,000/- ల చెక్ ను వారి సతీమణి పి.పార్వతమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీసు సూపరింటెండెంట్ శ్రీ ఎ.ఎస్.వి.ప్రభాకరరావు మరియు పోలీసు కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడల ఏర్పాటుకు యంత్రాంగం సిద్ధం

విశాలాంధ్ర - విజయనగరం పోర్ట్ : 72 ఎకరాల విస్తీర్ణంలో విజ్జి మైదానం ఉంది ఇందులో ఆరు కోట్ల రూపాయలు నిర్మాణం మల్టీపర్పస్ ఇండోర్ మైదానం త్వరలో అందుబాటులోకి రానుంది. గత ప్రభుత్వం నిలిపివేసిన రాష్ట్ర క్రీడా పాఠశాల నిర్మాణ పనులను ప్రారంభించేందుకు దృష్టి సారిస్తున్నాం. ఇక్కడ ప్రస్తుతం కోకో, కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్బాల్, స్కేటింగ్, యోగ ,ఫుట్బాల్ కోర్టుతో పాటు అథ్లాటిక్, సైక్లింగ్, ట్రాక్ లు ఉన్నాయి. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న క్రికెట్ పిచ్ కూడా ఉంది. విజ్జీలో ఇండియా పథకంలో భాగంగా బాక్సింగ్ హాల్ నిర్మించారు. త్వరలో ఇక్కడ బాక్సర్లకు శిక్షణ ఇవ్వనున్నారు. కేంద్ర క్రీడా సాధికార సంస్థ సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ సెంటర్ల పేరుతో అర్చరీ బాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్, రెసిడెన్షియల్ అకాడమీల ఏర్పాటుకు వివరాలు ఇవ్వాలని ఇప్పటికే ఆదేశించింది. అలాగే 10 కోట్ల రూపాయలతో హాకీ, సింథటిక్, అథ్లెటిక్ ట్రాక్లు కూడా నిర్మించాలని ప్రతిపాదనలు ఉన్నాయి. డి.ఎస్. ఎం ఇండోర్ మైదానం ప్రాంగణంలో ఉన్న కబడీ అకాడమీని మళ్లీ తెరవనున్నారు. ఇప్పటికే నివేదిక పంపించినట్లు సంబంధిత అధికారులు చెప్తున్నారు. ఈ రెండు అందుబాటులోకి వస్తే 16 నుండి 20 ఏళ్ల వయసుగల వారుకి శిక్షణ ఇస్తారు. నగరంలో రాజీవ్ మైదానం 9 ఎకరాల విస్తీర్ణంలో ఉంది ఇందులో కోకో, హ్యాండ్ బాల్, కబాడీ, వాలీబాల్, అథ్లెటిక్, ఫుట్బాల్, బ్యాడ్మింటన్, బాక్సింగ్ కోర్టులు ఉన్నాయి. టెన్నిస్ కోర్టు నిర్మాణంలో ఉండగా సింథటిక్ బాస్కెట్బాల్ కోర్టు కోసం తాజాగా ప్రతిపాదనలు చేశారు. గ్యాలరీ కింద ఉన్న గదులను వివిధ రకాలుగా వినియోగించుకునేందుకు రంగం సిద్ధం చేశారు. గత ప్రభుత్వం హయాంలో క్రీడా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యింది. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించిన మల్టీపర్పస్ మైధాన నిర్మాణ పనులు 90% పూర్తికాక వైకాపా వచ్చాక మిగిలిన 10% పూర్తి చేయలేక పోయింది కోట్ల రూపాయలతో నిర్మించిన పలు క్రీడా కోర్టులను పక్కన పెట్టేసింది. శిక్షకులను సైతం తీసేసింది ఉత్తరాంధ్రాకే తలమానికంగా నిలుస్తుందని భావించిన క్రీడా పాఠశాలను ఎత్తేసింది. చీపురుపల్లి, రాజాం, నెల్లిమర్ల, ఎస్. కోట, బొబ్బిలి, గజపతినగరం, పార్వతీపురం, కురుపాం, పాలకొండ, సాలూరు, నియోజకవర్గం చేయాల్సిన క్రీడా కేంద్రాల ఊసే ఎత్తలేదు. వీటన్నింటిని తిరిగి ప్రారంభించనున్నారు.

**ప్రణాళికలు సిద్ధం :** ఇప్పటికే వివిధ రకాల ప్రతీపాదనలు పంపించాం. అనుమతులు వస్తే పనులు ప్రారంభానికి ప్రణాళిక సిద్ధం చేశాం అధునాతన ట్రాక్లు పూర్తిస్థాయి వసతులతో అకాడమీలు రానున్నాయి. విజ్జీలో సర్. విజ్జి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నాం. గతంలో ఆగిపోయిన నిర్మాణాలను తిరిగి ప్రారంభిస్తాం.

**ఎస్. వెంకటేశ్వర క్రీడా అధికారి విజయనగరం**